T/AP/2024/0929/688/1180





# INB TIMES

తెలుగు దినపత్రిక

Telugu Daily News Paper





ప్రచురణ: , తెలంగాణ | సంపుటి : 03 | సంచిక : 287 | ఎడిటర్ : జి.రాజేష్ | శుక్రవారం17 ఏప్రిల్ 2026 | పేజీలు : 6 | వెల రూ. 4.00

## తీర ప్రాంత భద్రతకు సాగర్ డిఫెన్స్ అవసరం

● దానిని కూడా రాజకీయం చేయడం జగన్‌కే చెల్లింది

● జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు



అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

వైఎస్ జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌కు తల్లి, చెల్లి, రాష్ట్రం, దేశం పట్ల ఎలాంటి బాధ్యతా భావం, భక్తి లేవని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. తీర ప్రాంత భద్రతను బలోపేతం చేయడానికి రానున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టును కూడా తరిమేస్తానని జగన్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శత్రు దేశాల నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కొనేందుకు ఈ ప్రాజెక్టు అవసరమని ఆయన పేర్కొన్నారు. తీర ప్రాంతంలో తమిళనాడు మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి వచ్చి సమస్యలు సృష్టించడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు.

## ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం!

మంత్రి లోకేష్ ను కలిసిన విశ్వహిందూ పరిషత్ ముఖ్యనేతలు



అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను విశ్వ హిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త దొరస్వామి, ఆంధ్రప్రదేశ్ విశ్వ హిందూ పరిషత్ కోశాధ్యక్షులు వలిపర్తి దుర్గా ప్రసాద్ రాజు, ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్, ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గోసంరక్షణకు గోశాలల నిర్మాణ ఆవశ్యకత, దేవాదాయ భూముల పరిరక్షణ, పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో డ్రగ్స్ పై ఎటువంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారో అదేవిధంగా అక్రమ గో రవాణా, గోవధపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తిచేశారు. పంచాలయ వ్యవస్థగా దేవాలయాలను తీర్చిదిద్దాలి. ధార్మిక ప్రచారం, సామాజిక సేవా కార్యక్రమాలు దేవాలయాల ద్వారా నిర్వహించాలి.



## జీఎస్డీపీ లక్ష్యాలపై సూక్ష్మస్థాయి

# ప్రణాళికలు అమలు చేయాలి

● ఉత్పాదకత పెంచటంపై అన్ని శాఖలూ దృష్టి

● సాస్కీ, పూర్వోదయ పథకాల ద్వారా అభివృద్ధి ప్రాజెక్టులు

● ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్** రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు వీలుగా మైక్రో, మాక్రో స్థాయిలో ప్రణాళికలు అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా పూర్తి స్థాయి ఉత్పాదకతను చేరుకోవాలని ఆర్థికశాఖకు సూచించారు. 15 శాతం మేర వృద్ధి రేటు లక్ష్యాన్ని చేరుకునేలా క్షేత్రస్థాయి వరకూ ఈ ప్రణాళికల్ని సమర్థంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్థిక శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నీరు, విద్యుత్ లాంటి వనరుల్ని వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైనంత మేరకు అందిస్తున్నామని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉత్పాదకత పెంపు దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఉన్నా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, అలాగే గత పాలకుల నిర్ణయాల కారణంగా తలెత్తిన రూ.4600 కోట్ల విద్యుత్ భారాన్ని కూడా కూటమి ప్రభుత్వమే భరిస్తోందని అన్నారు. ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ఆదాయార్జన శాఖలు రెవెన్యూ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు పూర్తి అయితే సంపద సృష్టికి అవకాశాలు ఏర్పడతాయని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాధాన్యతా ప్రాజెక్టులకు ఎలాంటి నిధుల కొరతా లేదని కేంద్ర సహకారంతో వాటిని పూర్తి చేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పూర్వోదయ, సాస్కి లాంటి వివిధ కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతం కావాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంక్షేమ క్యాలెండర్ కు అనుగుణంగానే పథకాలను అమలు చేస్తామని సీఎం అన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధులపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను గత పాలకులు నిర్దయగా మూసివేశారని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా అన్నార్తుల కడుపు నింపేలా రాష్ట్రవ్యాప్తంగా 269 క్యాంటీన్లలో భోజనం పెడుతున్నామని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో సామర్థ్యంతో పాటు సులభతరమైన విధానాల ద్వారా పెట్టుబడులు, ఆదాయాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఉన్నా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, అలాగే గత పాలకుల నిర్ణయాల కారణంగా తలెత్తిన రూ.4600 కోట్ల విద్యుత్ భారాన్ని కూడా కూటమి ప్రభుత్వమే భరిస్తోందని అన్నారు. ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ఆదాయార్జన శాఖలు రెవెన్యూ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.**


## తేజస్వీ వ్యాఖ్యలు

### తెలంగాణను అవమానించడమే

● తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

● బేషరతుగా ఆయన క్షమాపణలు చెప్పాలి

● మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్



హైదరాబాద్,ఐఎన్‌బిటైమ్స్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పా టును భారత్- పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసేవారని హరీష్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు పక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను ఎస్ఎంసీలకు అప్పగించండి



● అన్ని ప్రభుత్వ పాఠశాలలను 3స్టార్ కు చేర్చేలా చర్యలు చేపట్టండి

● ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాల పెంపుదలకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టాలి

● ప్రభుత్వ కాలేజీల్లో అత్యుత్తమ మార్కులపై ప్రచారం కల్పించండి

● మంత్రి లోకేష్

అమరావతి,ఐఎన్‌బిటైమ్స్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను స్కూలు మేనేజ్ మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)లకు అప్పగించి త్వరిగతిన పూర్తిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 3స్టార్ మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యిమందికి పైబడి విద్యార్థులున్న పాఠశాలలు 60 ఉన్నాయి. ఆ స్కూళ్లలో 5స్టార్ సదుపాయాల కల్పనపై దృష్టిసారించండి. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో సీట్ల కోసం పోటీ ఉంది. ఇది మంచి పరిణామం. లీక్ ప్రూఫ్ బిల్డింగ్స్, తాగునీరు, టాయ్ లెట్లు, పెయింట్స్, బల్లల ఏర్పాటు వంటి పనులను ఎస్ఎంసీలకు అప్పగించండి. వివిధ విభాగాల ద్వారా నిధులను సేకరించి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేయండి. ఏజన్సీ, మారుమూల ప్రాం తాల్లో సొంత భవనాలు లేని పాఠశాలలను గుర్తించి వెంటనే పనులు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు.

## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

● రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత

● భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం

● పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ




## మహిళా బిల్లు, పునర్విభజనపై

# మొసలి కన్నీళ్లు

● డిఎంకె తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి తేజస్వీ సూర్య

● రేవంత్ హైబ్రీడ్ మోడల్‌పైనా ఆగ్రహం

● కాంగ్రెస్ తీరుపై మండిపడుతూ..ఎపి విభజనపై వ్యాఖ్యలు



## సంపాదకీయం




# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ద ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు.

# నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

హైదరాబాద్,ఏప్రిల్16 ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడు తున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు



రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి.విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

# విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

మహిళా బిల్లుపై పరస్పర విరుద్ద వాదనలు

ఎన్నికల ప్రచారంలో బిజీగా టిఎంసి ఎంపిలు

న్యూఢిల్లీ,ఏప్రిల్16 పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ పక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకిం చాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. తమిళనా డులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తు దగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది. మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు

# మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్16 లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైబ్రీడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్లు'గా అభివర్ణించారు. 'ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానాల కేటాయింపు జరగడం ప్రజాస్వామ్య సూత్రం' అని తేజస్వి సూర్య పేర్కొన్నారు. డీఎంకే వంటి పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాది-దక్షిణాది విభజనను సృష్టించాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు. 'ప్రధాని మోదీ నాయకత్వంలో ఏ ఒక్క రాష్ట్రానికీ అన్యాయం జరగదు. మొత్తం సీట్ల సంఖ్య పెరగడం వల్ల అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం మెరుగుపడుతుందే తప్ప తగ్గదని ఆయన స్పష్టం చేశారు. కేవలం భయాందోళనలు సృష్టించడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలని డీఎంకే ప్రయత్నిస్తోందని విమర్శించారు. గతంలో మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలతో డీఎంకే జట్టు కట్టిందని, ఇప్పుడు మహిళల కోసం మాట్లాడుతుండటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. 2029 నాటికి మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని అడ్డుకోవడానికి డీఎంకే కుంటి సాకులు వెతుకుతోందని మండిపడ్డారు.పునర్విభజన అనేది జనాభా గణాంకాల ప్రకారం జరిగే రాజ్యాంగబద్ధమైన పక్రియ అని, దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని తేజస్వి సూర్య తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ బిల్లుల ద్వారా భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలకు సరైన గౌరవం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇకపోతే తెలంగాణ సిఎం హైబ్రిడ్ మోడల్‌ను ఆయన ఫూలిష్ ఆర్యగుమెంట్‌గా అభివర్ణించారు. జిఎస్‌డిపి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం చెల్లదని అన్నారు. అలాగే తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను పాకిస్తాన్ తో పోల్చారు. బ్రిటీష్ వారి కంటే చెత్తగా ఏపీని విభజించారని ఆరోపించారు. భారత్ నుంచి పాకిస్తాన్ ను విడదీసినట్లుగా ఏపీని విభజించారని అన్నారు. ఇ

# మహిళా బిల్లుతో ఏ రాష్ట్రానికి నష్టం లేదు

ఈ బిల్లుతో మహిళలకు లోక్‌సభలో 272 సీట్లు

బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్

న్యూఢిల్లీ,ఏప్రిల్16మహిళా రిజర్వేషన్ల అమలుతో ఏ రాష్ట్రానికి గానీ, పురుషులకు గానీ ఎలాంటి నష్టం జరగదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు వీలుగా కేంద్రం 3 కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అనంతరం వీటిపై చర్చ ప్రారంభించగా.. కేంద్రమంత్రి మేఘ్‌వాల్ ప్రసంగించారు. ఈ బిల్లులతో లోక్‌సభలో మహిళలకు 272 సీట్లు లభిస్తాయని అన్నారు. పార్లమెంట్ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. మహిళా రిజర్వేషన్లను అమలుచేయాల్సిన సమయం వచ్చింది. కొన్ని బిల్లులను భావితరాలు మరువలేవు. ఆర్టికల్ 368 ద్వారా ప్రజాహిత నిర్ణయాలను తీసుకునేందుకు పార్లమెంట్‌కు రాజ్యాంగం శక్తినిచ్చింది. ఈ క్రమంలోనే మూడు కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టాం. లోక్‌సభ స్థానాలను 50శాతానికి పెంచేందుకు వీటిని తీసుకొచ్చాం. ఈ బిల్లులతో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది. లోక్‌సభ స్థానాలు 815కు పెరగడంతో మహిళలకు 272 సీట్లు లభిస్తాయి. దీనివల్ల ఎవరికీ నష్టం ఉండదు. ఈ మహిళల కోటాలో ఎస్సీ, ఎస్టీలకు ఉపకోటా కూడా లభిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. అనంతరం ఈ బిల్లులను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడారు. మహిళల రిజర్వేషన్లకు సంబంధించి మూడేళ్ల క్రితం ఇవే చర్చలు జరిగాయి. వాటినే కేంద్రం మళ్లీ చెబుతోంది. 2023 కంటే ముందు ఐదుసార్లు మహిళలకు సంబంధించిన చట్టాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ మహిళల రిజర్వేషన్లకు అనుకూలంగా ఉంది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిన నాటినుంచే వాటిని అమలుచేయాలి. మహిళా రిజర్వేషన్లను లోక్‌సభ స్థానాల పెంపునకు ముడిపెట్టవద్దు. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేస్తామని గతంలో హోం మంత్రి చెప్పారు.

# పొలిట్ బ్యూరో సభ్యులుగా దగ్గుమళ్ళ ప్రసాదరావు ఎంపిక

## చిత్తూరు ఎంపీకి లభించిన అరుదైన గౌరవం- సేవా ప్రస్థానం నుంచి అత్యున్నత స్థాయికి ఎదుగుదల

ఐ ఎన్ బి టైమ్స్ చిత్తూరు ఏప్రిల్ 16: రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు తెలుగుదేశం పార్టీ అత్యున్నత నిర్ణయాధికార మండలి అయిన పొలిట్ బ్యూరోలో స్థానం లభించింది. ఈ మేరకు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రకటించారు. రాజకీయాల్లో అనూహ్యంగా అడుగుపెట్టి, భారీ మెజారిటీతో ఎంపీగా విజయం సాధించిన దగ్గుమళ్ళకు ఈ పదవి దక్కడం విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రాజకీయాల్లోకి అడిగిన ఐఆర్ఎస్ అధికారి ఆయన దగ్గుమల్ల ప్రసాదరావు మొదటిసారి చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా పోటీ చేసి భారీ మెజారిటీ గెలుపొందారు. ఆయన 2024 జూన్ 22న లోక్‌సభలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమితుడయ్యాడు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను జిల్లా ప్రజలు ముఖ్యంగా మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన పార్లమెంటు వేదికగా ప్రశ్నించారు. మొట్టమొదటిసారిగా పార్లమెంటేరియన్ గా ఎన్నికైనా, తన ప్రతిభ చేత పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మన్ననలు చూరగున్నారు. పార్టీలో పొలిట్ బ్యూరో అనేది అత్యున్నత స్థాయి నిర్ణయక వేదికగా పరిగణించబడుతుంది. పార్టీ విధానాలు, రాజకీయ వ్యూహాలు, ఎన్నికల నిర్ణయాలు వంటి కీలక అంశాలన్నింటినీ ఈ మండలి నిర్ణయిస్తుంది. అలాంటి ప్రతిష్టాత్మక వేదికలో దగ్గుమళ్ల ప్రసాదరావు చోటు సంపాదించడం ఆయన రాజకీయ ప్రస్థానానికి పెద్ద మైలురాయిగా నిలిచింది. దగ్గుమళ్ళ ప్రసాదరావు రాజకీయాల్లోకి వచ్చిన తీరు విశేషమైనది. సుదీర్ఘకాలం ఆదాయపు పన్ను శాఖలో ఉన్నతాధికారిగా సేవలందించిన ఆయన, హైదరాబాద్ నుంచి పూణే వరకు పలు కీలక కేంద్రాల్లో పనిచేశారు. హోదా, ఆర్థికంగా ఎలాంటి కొరతలేని పరిస్థితుల్లోనూ, ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. చిన్ననాటి నుంచే సేవాభావం కలిగిన ఆయన, స్వగ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం, లైబ్రరీ ప్రారంభించడం, పేదలకు ఆర్థిక సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సేవలో మునిగిపోయారు. రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేకపోయినా, ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో సేవ చేయాలంటే రాజకీయ రంగమే సరైన వేదిక అన్న భావన ఆయనలో బలపడింది. పార్టీ ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరించిన దగ్గుమళ్ల, చివరికి చంద్రబాబు నాయుడు విజన్‌కి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారు. మొదట బాపట్ల నుంచి పోటీ చేయాలనుకున్నా, పార్టీ నిర్ణయంతో చిత్తూరు పార్లమెంట్ స్థానం నుంచి పోటీకి దిగారు. చిత్తూరు ఆయనకు కొత్త ప్రాంతం. నాయకులు, ప్రజలు ఎవరూ పరిచయం లేని పరిస్థితుల్లోనే ఆయన ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే సమస్యలను లోతుగా అధ్యయనం చేసి రూపొందించిన స్పష్టమైన ఎన్నికల ప్రణాళిక ఆయనకు పెద్ద బలమైంది. విద్య, తాగునీరు, పరిశ్రమలు, రైతు సంక్షేమం వంటి అంశాలను ప్రధానంగా తీసుకుని ప్రజల్లోకి వెళ్లడంతో విపరీతమైన ఆదరణ లభించింది. చివరకు ఆయన రెండు లక్షల 20 వేల పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా దగ్గుమళ్ల తన చురుకుదనాన్ని కొనసాగిస్తున్నారు. పార్లమెంట్‌లో చిత్తూరు అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా మామిడి రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. టీటీడీ ద్వారా మామిడి గుజ్జు కొనుగోలు చేయాలన్న అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఇదే సమయంలో పాకాల కాట్పాడి రైల్వే లైన్ వేగవంతం, గ్రామీణ రహదారుల నిర్మాణం, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై గట్టిగా వాదించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాల నిర్వహణ, పరిశ్రమల స్థాపన వంటి అంశాలను ముందుకు తెచ్చారు. మహిళా సాధికారత విషయంలో స్వయం సహాయక సంఘాలకు మరింత ఆర్థిక బలం కల్పించాలని పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఇక టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడిగా దగ్గుమళ్ళ పై మరింత బాధ్యతలు పడనున్నాయి. ఈ మండలి పార్టీకి థింక్ ట్యాంక్ లాంటిది. ప్రభుత్వ విధానాలపై పార్టీ వైఖరిని నిర్ణయించడం, ఎన్నికల వ్యూహాలను రూపొందించడం, ఇతర పార్టీలతో పొత్తులపై తుది నిర్ణయాలు తీసుకోవడం వంటి కీలక బాధ్యతలు ఈ కమిటీదే. పార్టీ మేనిఫెస్టో రూపకల్పన



నుంచి రాజకీయ మార్గదర్శకత్వం వరకు ప్రతి అంశంలో పొలిట్ బ్యూరో కీలక పాత్ర పోషిస్తుంది. పార్టీ క్రమశిక్షణను కాపాడటం, జిల్లాల వారీగా పార్టీ బలోపేతానికి మార్గనిర్దేశం చేయడం కూడా ఈ మండలి బాధ్యతల్లో భాగం. ముఖ్యంగా అధినేతకు సలహాలు ఇవ్వడంలో పొలిట్ బ్యూరో కీలకంగా వ్యవహరిస్తుంది. అందువల్ల ఈ కమిటీలో చోటు దక్కడం అంటే పార్టీలో అత్యున్నత గౌరవంగా భావిస్తారు. దగ్గుమళ్ళ ప్రసాదరావు వంటి కొత్త నాయకుడికి ఇలాంటి ప్రతిష్టాత్మక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ ఆయన పై ఉన్న నమ్మకాన్ని వ్యక్తం చేసినట్టే. రాజకీయాల్లో అనుభవం తక్కువగా ఉన్నప్పటికీ, పరిపాలనా అనుభవం, సేవా దృక్పథం, ప్రణాళికాబద్ధమైన ఆలోచన ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. భారీ మెజారిటీతో గెలిపించిన చిత్తూరు ప్రజలకు కృతజ్ఞతగా, వారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని దగ్గుమళ్ళ ఇప్పటికే ప్రకటించారు.

తాగునీటి సమస్య, నిరుద్యోగం, రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని తెలిపారు. ఇప్పుడీ పొలిట్ బ్యూరో సభ్యత్వం ఆయనకు మరింత రాజకీయ బలం ఇవ్వనుంది. చిత్తూరు వాణిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత బలంగా వినిపించే అవకాశాన్ని కల్పించనుంది. సాధారణ సేవా కార్యక్రమాలతో ప్రారంభమైన దగ్గుమళ్ళ ప్రస్థానం, ఇప్పుడు టిడిపి అత్యున్నత వేదిక వరకు చేరడం ఆయన కృషి, నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

# ఇదేందయ్యా ఇది ... సురుటుపల్లి కన్నా టీటీడి ధరలే మేలన్న..!!

ఐ ఎన్ బి టైమ్స్, సురుటుపల్లి సత్యవేడు ఏప్రిల్ 16: నిరుపేదలు, అధికంగా దళితులు ఉండే సత్యవేడు నియోజకవర్గంలో ఉండే వారు సురుటుపల్లి ఆలయంలో వివిధ అభిషేకాలు చేసుకోవడం ఇక కష్టమే. ప్రధానంగా నూతన పాలక మండలి తీసుకున్న నిర్ణయాలు పట్ల శివ భక్తులు ఆగ్రహానికి గురవుతున్నారు ప్రస్తుతమున్న పాలకమండలిలో సభ్యులకు, చైర్మన్ కు కనీస అవగాహన కూడా లేకపోవడం మూలంగా ఆలయ అధికారులు రూపొం దించిన అజెండాకు సై సై అని తల ఊపడంతో భక్తజనం మండిపడుతున్నారు బుధవారం పాలకమండలి సమావేశం జరిగింది అందులో పెంచిన ధరలు చూసి.. భక్తులు విస్మయానికి గురవుతున్నారు అంతా మా ఇష్టం... మమ్మల్ని అడిగే వారు ఎవరు..? అనే విధంగా పాలక మండలి తీసుకున్న నిర్ణయాలు తీవ్ర విమర్శలకు దారితీసింది. దాతలు దగ్గరకు వెళ్లి ఆలయ అభివృద్ధి చేయాల్సిన పాలకమండలి టిక్కెట్టు ధరలు పెంచి ఆదాయం పెంచడానికి నిర్ణయాలు తీసుకున్నట్లు ఉందని భక్తులు వాపోతున్నారు . చైర్మన్ దగ్గర నుంచి సభ్యులలో సగానికి పైగా ఉన్నవారు బాగా ఆర్థికంగా కోటీశ్వరుల జాబితాలో ఉన్న వారే అధికం అందువల్ల సామాన్య భక్తులు, పేదల కష్టాలు వారికి తెలియవు, అందువల్లే అన్నిటికి టిక్ కొట్టుకుంటూ ఆమోదముద్ర వేశారని మరో విమర్శ ఉంది. ఇంతవరకు ఈ పాలకమండలి మహాశివరాత్రి ఖర్చు, జమ, దాతల నుంచి వచ్చిన విరాళాలు వంటి విషయాలపై సమీక్షలు చేసినట్లు సమాచారం లేదు అంటే.. అధికారులు పెట్టిన అజెండాకు టిక్కులు కొట్టడమే వీరి పనిగా మారిపోయిందని రుజువు చేశారు..

### పెంచు.. పెంచేశారు..!

దక్షిణామూర్తి అభిషేకాలు టికెట్టు రూ. 1116 నుంచి రూ.2116 కు పెంచేశారు .శాశ్వత అభిషేక టికెట్ ధర 3000 నుంచి ఏకంగా 10,000 చేశారు. వివాహాలు చేసుకోవాలంటే రూ. రూ.3116



చెల్లించాలి వాటిని ఏకంగా రూ. 5116 చేశారు. ఇక ప్రదోష టికెట్లు రూ. 500 నుంచి వెయ్యికి పెంచడం జరిగిపోయింది. నిత్యం జరిగే రుద్రాభిషేక టికెట్ ధర రూ.516 నుంచి రూ. 1116 కు పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు.

# గ్యాస్ సిలిండర్ వాడకంలో భద్రత అత్యంత ముఖ్యం

**అగ్నిమాపక వారోత్సవాల్లో అగ్నిమాపక కేంద్రాధికారి**

ఐ ఎన్ బి టైమ్స్ సత్యవేడు ఏప్రిల్ 16: గ్యాస్ సిలిండర్ వాడకంలో భద్రత అత్యంత ముఖ్యమని తిరుపతి జిల్లా సత్యవేడు అగ్నిమాపక కేంద్రాధికారి రాజయ్య అన్నారు. అగ్ని మాపక వారోత్సవాలు భాగంగా గురువారం స్థానిక నేతాజీ రోడ్లో విఎన్ పరమశివం అపార్ట్మెంట్స్ గృహిణిలకు గ్యాస్ సిలిండర్ వాడకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రాధికారి రాజయ్య మాట్లాడుతూ వంట పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేసుకోవాలన్నారు. ఒకవేళ గ్యాస్ వాసన వస్తే కిటికీలు తెరవాలన్నారు. సిలిండర్‌లో గ్యాస్ ఎంత ఉందో తెలుసుకోవడానికి తడి గుడ్డను సిలిండర్



చుట్టూ చుట్టి 2 నిమిషాల తర్వాత పరిశీలిస్తే ఎండిపోయిన భాగం గ్యాస్ స్థాయిని సూచిస్తుంది అన్నారు. సిలిండర్ మార్చినప్పుడు సబ్బు నీటితో లీకేజ్ ఉందేమో చూసుకోవాలన్నారు. సిలిండర్‌ను ఎల్లప్పుడూ నిటారుగా చల్లని గాలి ఆడే ప్రదేశంలో ఉంచాలన్నారు. నీలం రంగు మంట ఉంటే గ్యాస్ బాగున్నట్లు, పసుపు రంగు ఉంటే గ్యాస్ అయిపోవచ్చని తెలుసుకోవాలన్నారు. వంట పాత్రలపై మూత పెట్టడం,పొడి గిన్నెలను వాడటం ద్వారా గ్యాస్ ఆదా చేసుకోవచ్చని ఆయన వివరించారు. గ్యాస్ వాసన వస్తే వెంటనే రెగ్యులేటర్ ఆపి కిటికీలు, తలుపులు తెరిచి ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆన్ చేయకూడదన్నారు.

# మీ ఇంటి నుంచే ఇంటి వివరాలు నమోదు చేయండి

**- స్వీయ గణన ప్రక్రియలో భాగస్వాములుకండి**

**-జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**





ఐ ఎన్ బి టైమ్స్ విజయవాడ ఏప్రిల్ 16:
దేశంలో మొట్టమొదటి డిజిటల్ జన గణన తొలిదశలో భాగంగా ప్రారంభమైన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఎస్ఈ)లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ ఇంటి నుంచే సమాచారాన్ని నమోదు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ కోరారు. ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు స్వీయ గణన జరగనున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్‌ను ప్రారంభించారు. ఈ స్టాల్ ద్వారా ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్‌పై అవగాహన కల్పించనున్నారు. కచ్చితమైన డేటాతో పాటు కీలకమైన జనగణనలో విస్తృత ప్రజాభాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సౌకర్యాన్ని కల్పించినట్లు వివరించారు. ేట్ఞూం://ఒవ.ఎవఅ-ంబం.గ్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా ప్రజలు తమ వివరాలనుపొందు పరుచుకోవచ్చున్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ వల్ల సమయం ఆదా అవడంతో పాటు కచ్చితమైన డేటా పొందేందుకు వీలుంటుందన్నారు. 34 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిన అనంతరం ప్రివ్యూ చేసుకొని, ఫైనల్‌గా సబ్‌మిట్ చేయాలన్నారు. ఆ సమయంలో హెచ్ అక్షరంతో మొదలయ్యే 11 అంకెల విశిష్ట సంఖ్య (ఎస్ఈ ఐడీ) జనరేట్ అవుతుందని.. భవిష్యత్తులో గణాంక సిబ్బంది (ఎన్యూమరేటర్) వచ్చినప్పుడు ఎస్ఈ ఐడీని వారికి చూపించడం ద్వారా డేటా ధ్రువీకరణ పూర్తవుతుందని తెలిపారు. అదే విధంగా ఈ నెల 30 వరకు 15 రోజుల అవుట్‌రీచ్ క్యాంపయిన్‌లో భాగంగా ఒక్కోరోజు ఒక్కో వర్గం లక్ష్యంగా స్వీయ గణనపై ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. స్వీయ గణనలో ప్రజలందరూ పాల్గొని జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జేసీ ఇలక్కియ విజయవాడ ఆర్డీవో టీవీ సతీష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌రెడ్డి, మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.వెంకట రామయ్య, సీపీవో వై.శ్రీలత, సెన్సస్ మాస్టర్ ట్రైనర్ డా. కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15
" పార్లమెంట్ లో తెలంగాణ ప్రజా సమస్యల పట్ల పోరాటం సాగిస్తూ, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడలి పాటుపడాలి – పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ."
పార్లమెంట్ లో నేడు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నిరంతర ప్రజా సేవకుడు,పెద్దలు వేం నరేందర్ రెడ్డి తెలంగాణ ప్రజల గురించి, సమస్యల గురించి పార్లమెంట్ లో రాష్ట్ర హక్కులు, నిధుల గురించి తెలంగాణ ప్రభుత్వం తరపున పోరాటం చేసి, రాజ్యసభలో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరి

# అన్నార్తుల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

# పేదోడికి పట్టెడన్నం పెడుతున్న కూటమి ప్రభుత్వం

ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఏప్రిల్16:
పేదోళ్లకు కూటమి ప్రభుత్వం పట్టెడన్నం పెడుతోందని, అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏర్పాటు చేస్తున్నారని, ఆకలితో ఎవ్వరూ అలమటించరాదన్నదే ఆయన ప్రధాన ధ్యేయమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మైలవరం పట్టణంలో నూతన ంగా ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్ను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం ప్రారంభించారు. గ్రామస్తులు, కార్మికులు, నాయకులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. అన్నాక్యాంటీన్కు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు రూ.5లక్షల విరాళం ప్రకటించారు. మరో రూ.1 లక్షను చెక్కురూపంలో తెదేపా నేతల మిత్రుల బృందం సుకవాసి శ్రీహరి, ఈమని మురళీకృష్ణ, మన్నం వెంకట్రామయ్య చౌదరి, ధనేకుల శ్రీకాంత్ విరాళంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి అందజేశారు. తొలుత అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ "పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు మళ్లీ తెరచుకోవడంతో సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే అన్నక్యాంటీన్ల వ్యవస్థను పునఃప్రారంభించింది.
పథకాలన్నింటిలో అన్నక్యాంటీన్ బృహత్తర పథకం. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు అన్నక్యాంటీన్లకు శ్రీకారం చుట్టారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి పేదోళ్ల కడుపునింపే అన్నక్యాంటీన్లు తీసివేసి లెవెన్ రెడ్డి అయ్యాడు. అప్పట్లో వైసీపీలో ఎమ్మెల్యేగా తను ఉన్నప్పటికీ మైలవరంలో అన్నక్యాంటీన్ నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలిగించలేదు. అప్పట్లో అన్నక్యాంటీన్ను ముందుండి నడిపించిన తెదేపా నేత ప్రస్తుతం ఏ.ఎం.సి డైరెక్టర్ చేబ్రోలు రాజుకు అభినందనలు. మైలవరం నియోజకవర్గంలో అత్యధిక జనసాంద్రత ఉన్న కొండపల్లి, జెఎన్ఎన్యూఆర్ఎం కాలనీలలో మరో రెండు అన్నక్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. దీనిపై సీఎం దృష్టికి తీసుకెళ్తాను.వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రులకు వచ్చేవారు, చిరు వ్యాపారులు, కార్మికులు, ని ఓ, వలస కూలీలు ఇలా ఎందరో సంతృప్తిగా ఆహారాన్ని ఆరగిస్తున్నారు. గ్యాస్ ఇబ్బందులతో చిన్న హోటళ్లు ప్రస్తుతం తెరచుకోని పరిస్థితుల్లో ఎందరికో అన్న క్యాంటీన్లు అండగా నిలుస్తున్నాయి. కార్మికులు, కూలీలు, గ్రామీణులు వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే ఏ ఒక్కరూ ఆకలితో ఉండరాదు.ఒక్కొక్కరికి మూడు పూటలా ఆహారం అందించేందుకు ఖర్చు రూ.90లు అవుతుండగా కేవలం రూ.15 వసూలు చేస్తూ మిగిలిన రూ.75 ప్రభుత్వం సబ్సిడీగా చెల్లిస్తోంది. ఒక్కో అన్న క్యాంటీన్లో సగటున రోజుకు 1,013 మంది చేసే భోజనాలకు రూ.26,250 ఖర్చు అవుతోంది. 207 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. ఇప్పుడు కొత్తగా 62 క్యాంటీన్లను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంతో మరింత మందికి ఆహారం అందుతుంది. రుచి, శుచితో పాటు నాణ్యతతో కూడిన ఆహారం అన్నక్యాంటీన్లలో అందుబాటులో ఉంటుంది.
ఇక్కడ ప్రతి రోజు ఉదయం కేవలం రూ.5లకే అల్పాహారంగా ఇడ్లీ, పూరి, ఉప్మా , పొంగల్ వీటిలో ఏదైనా ఒకటి అందుబాటులో ఉంటుంది.







మధ్యాహ్నం, రాత్రి భోనాల్లో వైట్ రైస్, కూర, పప్పు/సాంబారు, పెరుగు పచ్చడి మెనూతో కేవలం రూ.5లకే వడ్డిస్తారు.
అన్న క్యాంటీన్లో ఉదయం 7.30 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 3గంటల వరకు భోజనం, తిరిగి రాత్రి 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు రాత్రి పూట భోజనం అందిస్తారు.ప్రతి క్యాంటీన్లో ఉదయం పూట అల్పాహారం 200 మంది, మధ్యాహ్నం 300 మంది, రాత్రి పూట 300 మంది భోజనం చేయవచ్చు." అని ఎమ్మెల్యే వసంత

# ఈనెల 20 తేదీన కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

కోట కళ్యాణ్

ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఏప్రిల్ 16:
వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు ఈరోజు కంచికచర్ల ఉపాధి హామీ పని ఫీల్డ్ వద్ద వెళ్లి వివరణ అడిగి తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు నాయకులు,ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కే కళ్యాణ్ మాట్లాడుతూ ఫేస్ యాప్ రెండు పూటలా పని రద్దు చేయాలి అడిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి పని కనీస సౌకర్యాలు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి పేదలపై కక్షగట్టిన మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఒకేసారి రద్దు చేస్తే ప్రజలు తిరగబడతారని హోమనకుండా పొగబెట్టినట్లు పేదలకు ఉపాధి పనులు కల్పించకుండా కొత్త కొత్త పద్ధతులు పెట్టి తీవ్రమైన నష్టం కలిగిస్తుంది కొత్తగా పెట్టిన పేస్ యాప్ వల్ల పని ప్రదేశాల్లో హాజరు పడక రాష్ట్రంలో లక్ష మంది ఉసురుమంటూ ఇంటికి తిరిగి వస్తున్నారు గతంలో మనం ఎంత పని చేస్తే అంత వేతనం వచ్చేది ఉదయం ఉపాధి పనికెళ్లి మధ్యాహ్నం నుంచి మన సొంత పనులు చేసుకునే వాళ్ళం ఇప్పుడు ఎంత వేతనం ఇచ్చిన కచ్చితంగా రెండు పూటలు పనిచేయాలి ఉదయం 6 గంటల వెళ్లి 11 గంటల వరకు పనిచేయాలని మధ్యాహ్నం మూడు గంటలు వెళ్లి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేయాలని బిజెపి ప్రభుత్వం పేదల గొంతుపై కత్తి పెట్టింది కార్పొరేట్లకు లక్షల కోట్ల రైతు ఇస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం పేదల కష్టాన్ని 300 ఇవ్వటానికి 100 షరతులు పెట్టి ఉపాధి నుండి మనల్ని దూరం చేయడానికి మోడీ బాబు ప్రభుత్వం కుట్రలు చేస్తున్నాయి కాబట్టి పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలి ఫేస్ యాప్ ను రెండు పూటల పనిని రద్దు చేయాలని అడిగిన అందరికీ పని పెండింగ్ వేతనాలు పేస్లిప్ పనిముట్లు ప్రమాదంలో చనిపోతే 25 లక్షలు నష్టపరిహారము ఇవ్వాలని ఈనెల 20వ తేదీన విజయవాడ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టాము ఈ ధర్నాకు ఉపాధి హామీ పని కోరే ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని, కనీస సౌకర్యాలు లేవు సమ్మర్ అలవెన్స్ లేదు చేసిన పనికి సరైన వేతనాలు లేవు గతంలో పనిచేసే చోట టెంటు మంచినీళ్లు పనిముట్లు ఇచ్చేవాళ్ళు అంతేకాకుండా ప్రతివారం మనం ఎంత పని చేసామో స్లిప్ లు ఇచ్చేవాళ్ళు ఎండాకాలం 40 శాతం సమ్మర్ అలవెన్స్ కలిపేది పనిచేసే ప్రాంతం ఐదు కిలోమీటర్లు ఉంటే రాను పోను చార్జీలు కూడా ఇచ్చేది ఇవన్నీ ఈ ప్రభుత్వం రద్దు చేసింది పనిచేసే చోట చనిపోయిన కనీసం పట్టించుకోవడం లేదు మనం ఏ రాజకీయ పార్టీలు ఉన్న పేదలకు జరిగే అన్యాయం ఒకటే కాబట్టి పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మనమంతా ఐక్యంగా పోరాడి నలబెట్టుకోవాలి కాబట్టి పై సమస్యలు పరిష్కరించాలని పాత పద్ధతిలోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని షేర్స్ యాప్ రద్దు చేయాలని సమ్మర్ ఎలిమెంట్స్





40% పని చేసే చోట కనీస సౌకర్యాలు పనిముట్లు పేస్లిప్లు మెట్లకు ఐదు రూపాయలు వారితోషకం ఇవ్వాలని క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు ఆపాలని ఈనెల 20వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు తాడేపల్లి పాత టోల్గేట్ దగ్గరలో ఉన్న రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు పిలిపిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల నాయకులు గోపినాయక్,లక్ష్మి,బాజీబి,మహేశ్వరి,వెంకట్రామ్మ,లలితకుమారి, బేబీ,మేరీ, ఉపాధి కూలీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ షాక్తో రైతు మృతి

ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16:
పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలంలోని పోలేపల్లి గ్రామంలో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన బాలబోయిన శంకర్ (45) విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే,శంకర్ పొలం పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన సమయంలో ట్రాన్స్ఫార్మర్ సమీపంలో ఉన్న కెవి లైన్ విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు తగిలినట్లు సమాచారం. తీవ్ర విద్యుత్ షాక్కు గురైన ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఈ ఘటనతో పోలేపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతుడికి ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు. శంకర్ మరణంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి దుఃఖసాగరంలో మునిగిపోయింది.



## డంపింగ్ యార్డులో కుళ్లి పోయిన మృతదేహం..?

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15కూకట్ పల్లి:- కైతలాపూర్ డంపింగ్ యార్డ్ చెత్త కుప్పలో బుధవారం సాయంత్రం 45-50 వయసు కలిగిన గుర్తు తెలియని మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైంది. నరసింహా అనే వ్యక్తి డయల్ 100 కు సమాచారం ఇవ్వడంతో కూకట్ పల్లి పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...



## క్రీడలు సాధారణం ప్రతిభ అసాధారణం



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15
యువత క్రీడారంగంలో తమ ప్రతిభను చాటుటకు విల్సన్ ఆధ్వర్యంలో అడ్డగుట్ట సొసైటీ జీచీఖ దగ్గర 9 ఖ స్పోర్ట్స్ క్లబ్ ద్వారా క్రీడారంగానికి మరిన్ని మెలుకువలతో యువతకి దగ్గర కావడానికి 9 ఖ స్పోర్ట్స్ క్లబ్ ను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్ ప్రారంభించడం జరిగినది .

## కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

లిఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 16 పార్లమెంట్ లో తెలంగాణ ప్రజా సమస్యల పట్ల పోరాటం సాగిస్తూ, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడలి పాటుపడాలి – పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ."
పార్లమెంట్ లో నేడు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నిరంతర ప్రజా సేవకుడు,పెద్దలు వేం నరేందర్ రెడ్డి తెలంగాణ ప్రజల గురించి, సమస్యల గురించి పార్లమెంట్ లో రాష్ట్ర హక్కులు, నిధుల గురించి తెలంగాణ ప్రభుత్వం తరపున పోరాటం చేసి, రాజ్యసభలో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, తెలంగాణ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించేందుకు సమిష్టిగా పనిచేయాలి..



ఐ ఎన్ బి టైమ్స్ నాగలాపురం ఏప్రిల్ 16: మండలంలోని టిటిడి అనుబందంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేదనారాయణ స్వామి ఆలయం జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించేందుకు సమిష్టిగా పనిచేయాలి జేఈఓ వీరబద్రం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుదవారం సాయంత్రం మే 1వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలుపై ఆలయంలో జేఈఓ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో పారిశుధ్యానికి పెద్దపీట వేయాలని ఆయన వెల్లడించారు. బ్రహ్మోత్సవాలు సమయంలో మాడ వీదులను పరిశుభ్రంగా ఉంచేందుకు అదనంగా అవసరమైనంత సిబ్బందిని తీసుకోవాలని ఆదేశించారు. అదే విదంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారికి చల్లటి త్రాగునీరు, క్యూలైన్ ఏర్పాట్లు, అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ విభాగంలో సమస్యలు తలెత్తకుండా సేఫ్టీ ఆడిటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. గరుడ వాహనం, రథోత్సవ సేవలను భక్తులు వీక్షించేందుకు ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా హెచ్డి క్వాలిటి ప్రసారాలు అందించాలన్నారు. వేదనారాయణుడి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీఈఓ నాగరత్నమ్మ, సూపరిండెంట్ శంకరయ్య, స్పెషల్ ఆఫీసర్ గోవిందరాజులు, పీఆర్ రవి, ప్రధాన అర్చకులు నాగరాజు బట్టాచార్యులు, ఆలయ అధికారులు శ్రీనివాసులు, చెంగల్రాయులు, ఉదయ్కుమార్, పాల్గొన్నారు.